# శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం-కొమురవెల్లి






శ్రీ స్వామివారు అమ్మవార్లు



కళ్యాణ సింహాసనము

# శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం-కొమురవెల్లి

శ్లో॥ హరి విరంచి సురేంద్ర సమర్చితం । హరి సహస్ర సమాన ఘణప్రభం
సురవరం కరుణా వరుణాలయం । కొమరవల్లి పురీశ మహంభజే ॥

శ్లో॥ శాంతం పద్మాసనస్థం శశిధరమకుట పంచ వక్త్రం త్రినేత్రం
శూలం వజ్రంచ ఖడ్గం పరశుమభయదం దక్షబాగే వహన్తం
నాగం పాశంచ ఘంటాం ప్రళయహుతవహం సాంకుశం వామభాగే
నానాలంకార యుక్తా స్పటిక మణినిభం పార్వతీశం నమామి ॥

## స్థల పురాణము - సంక్షిప్త చరిత్ర

శ్రీ స్వామి వారు కొమరవల్లి ఇంద్రకీలాద్రి అను పర్వతము పై 11వ శతాబ్దములో వెలసినట్లుగా ప్రతీతి. శ్రీ స్వామి వారు యాదవ కులస్తుడైన గొర్రెల కాపరి స్వప్నము నందు కనిపించి నేను "ఇంద్రకీలాద్రి" పై వెలసి యున్నాను. నీవు దర్శించిన యెడల నీ కోరికలు ఈడేర గలవని చెప్పినట్లుగా ప్రతీతి. వరంగల్ జిల్లా వీర శైవ సాంప్రదాయమునకు పుట్టినిల్లుగా వున్న కాకతీయుల కాలమునందే ఈ సాంప్రదాయమునకు ప్రాముఖ్యత కలిగినట్లుగా చరిత్ర ద్వారా స్పష్టమగుచున్నది. ఇచ్చట 500 సం॥రముల క్రితము పుట్టమట్టిచే తయారు చేసిన స్వామివారి విగ్రహము ఈ రోజు వరకు చెక్కు చెదరకుండా భక్తుల పాలిటి కల్పతరువై వెలసి యున్నారు. అర్చకుల వివరణఅనుసారము స్వామివారి విగ్రహము నందు నాభిలో పుట్టులింగం కలదని ప్రతితీ. ఈ దేవస్థానములో కథనము ప్రకారము స్వామివారు **యాదవుల ఆడబిడ్డ** అయిన **గొల్ల కేతమ్మను, లింగ బలిజల ఆడ బిడ్డ** అయిన **బలిజ మేడలమ్మ**ను పాణిగ్రహణము చేసుకొన్నట్లుగా స్వామివారి ఇరుప్రక్కల గొల్ల కేతమ్మ, బలిజ మేడలమ్మ విగ్రహములు కలవు. దేవస్థానములో వీర శైవ ఆగమ శాస్త్ర ప్రకారము లింగ బలిజలు అర్చన చేయగా, శ్రీ స్వామివారికి యాదవ కులస్తులైన ఒగ్గు పూజారులు, చౌదరీలు వివిధరంగుల, రంగాలంకార పట్నములతో స్వామివారి కళ్యాణము బలిజమేడలమ్మ, గొల్ల కేతమ్మతో భక్తుల కోరిక మేరకు జరుగుచున్నది. ఇక్కడికి వచ్చిన భక్తులు స్వామివారికి వారే స్వయముగా నివేదన తయారు చేసి ఒగ్గుపూజారుల ద్వారా పట్నము వేయించి నివేదన సమర్పించుట, తరతరాల ఆచారము. భక్తులు స్వామివారి నివేదన భోగము అప్పటికప్పుడు కొన్న మృణ్మయ పాత్రలో తయారు చేసి స్వామివారికి చెల్లించి అట్టి పాత్రలను కడు భద్రముగా వారి స్వగృహమునకు తీసుకొని వెళ్లి ఆపాత్రలతోనే వారి పశుసంపదలచేవచ్చు క్షీరాబ్దికి సంవత్సరము పొడగున ఉపయోగించుదురు. భక్తులకు ఇట్టి పాత్రలు ఉపయోగించినందున తమగృహమునందు **ధన ధాన్య క్షీరాబ్ది వృద్ధి** కలుగునని నమ్మకము కలదు. ఇచ్చటి ప్రత్యేకత స్వామివారి ఎదురుగా వెలసిన

**జాతర యందు ముఖమండప పట్నసేవ 24 గంటలు జరుపబడును.**

గంగరేగుచెట్టు మరియు ఒళ్ళు బండ. భక్తులు గంగరేగు చెట్టుకు ప్రదక్షణలు చేసి ఒళ్ళు బండ వద్ద తమ కోరికలకై ప్రణమిల్లి చెట్టు వద్ద పట్నం వేసిన యెడల తమ కోర్కెలు ఈడేర గలవని సకల ఐశ్వర్యములే కాక సంతాన ప్రాప్తి పొందగలమని పూర్తి నమ్మకము ప్రతి సంవత్సరము సంక్రాంతి మొదలు కొని ఉగాది వరకు లక్షల సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించు కొందురు. వచ్చిన భక్తులు మనసులో తలచు కొన్న కోర్కెల ప్రకారము ప్రతి సంవత్సరము వేల సంఖ్యలో స్వామివారికి కొబ్బరికాయ ముడుపు కట్టి వారి కోర్కెలు ఈడేరిన వెంటనే కొబ్బరికాయ ముడుపు విప్పుటకు వచ్చిన భక్తులు స్వయముగా తెలుసుకొన్న ధృష్టాంతములు ఎన్నియో కలవు. ఈ క్షేత్రము నందు అష్టభైరవులు క్షేత్ర పాలకులుగా కలరు ఇట్టి ప్రత్యేకతను సంతరించుకొన్న స్వామివారిని ప్రజలు **కొమురవెల్లి మల్లన్న** ఆపద్భాందవుడు, అనాధరక్షకుడు, భక్త వత్సలుడు **కోరికలుఈడేర్చే మల్లన్న** అంటు పర్వత శ్రేణులు మారు మ్రోగునట్టుగా కొలుచుదురు.

అలాగే ఎందరో శ్రీ స్వామివారి భక్తులు ఆపదలు తొలగునని మరియు సంతానంకాని దంపతులు సంతానము కొరకు స్నానము చేసి తడి బట్టలతో దేవాలయము ముందుగల ఒళ్ళు బండ వద్ద ఒళ్ళుపట్టు కొనినచో తమకు సంతానము కలుగునని నమ్మకము. సంతానము కలగగానే కోడెలు కట్టెదమని మ్రొక్కుదురు సంతానము కలిగిన వెంటనే కోడెలను కట్టి తమ మ్రొక్కును చెల్లించుకుందురు.



శ్రీ స్వామివారిని వివిధ రకముల మ్రొక్కుకుని తదుపరి వారు మ్రొక్కిన ప్రకారముగా శ్రీ స్వామి వారిని దర్శించి కోడెలను కట్టుట శ్రీ స్వామివారి సేవ, టెంకాయ ముడుపులు అభిషేకములు, పట్నములు, బోనములు, తలనీలాలు, మొదలగు మ్రొక్కుబడులు చెల్లించు కొనుచుందురు. శ్రీ స్వామివారి **బండారి** మరియు **గంగిరేగు చెట్టు ఆకు ఎంతో మహిమ కలదని** భక్తులు భావించి సేవించుటయు బొట్టుగాను గంగిరేగు చెట్టు ఆకును ఔషధమువలె నమిలి తినుట వలన సర్వరోగములు తొలిగిపోవునని బావించెదరు.

కొమరవల్లి గ్రామమున "ఇంద్రకీలాద్రి" గుట్ట పై వేంచేసి యున్న అనంతకోటి బ్రహ్మాండ జీవదయా పరుడైన సకల భక్త తరుండగు **శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవములు** స్వస్తిశ్రీ దుర్ముఖి నామ సం॥ మార్గశిర బ॥ ద్వాదశి ఆదివారము తేది **25-12-2016** ఆదివారం మొదలు ఇదే దుర్ముఖి నామ సం॥ పాల్గుణ బ॥ చతుర్దశి తేది **27-03-2017** సోమవారం వరకు మహా వైభవోపేతముగా జరుగును.

**శ్రీశ్రీశ్రీ స్వామివారి అన్నదానపథకంలో చేరి అన్నదాతలుకండి.**

# శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం-కొమురవెల్లి

## బ్రహ్మోత్సవ కార్యక్రమములు

| | |
|---|---|
| తేది. 25-12-2016 | స్వస్తిశ్రీ దుర్ముఖి నామ సం॥ మార్గశిర బ॥ ద్వాదశి ఆదివారం ఉ॥ 5-00 గంటలకు శ్రీ స్వామివారి దృష్టికుంబము (బలిహరణము). |
| తేది. 25-12-2016 | స్వస్తిశ్రీ దుర్ముఖి నామ సం॥ మార్గశిర బ॥ ద్వాదశి ఆదివారం ఉ॥ 10-45 గంటలకు శ్రీ స్వామివారి కళ్యాణోత్సవము. |
| తేది. 25-12-2016 | స్వస్తిశ్రీ దుర్ముఖి నామ సం॥ మార్గశిర బ॥ ద్వాదశి ఆదివారం మ॥ 12-00 గం॥లకు ఏకాదశ రుద్రాభిషేకము |
| తేది. 25-12-2016 | స్వస్తిశ్రీ దుర్ముఖి నామ సం॥ మార్గశిర బ॥ ద్వాదశి ఆదివారం సా॥ 7-00 గంటలకు శ్రీ స్వామివారి శకటోత్సవము (బండ్లు తిరుగుట). |
| తేది. 26-12-2016 | స్వస్తిశ్రీ దుర్ముఖి నామ సం॥ మార్గశిర బ॥ త్రయోదశి సోమవారం ఉ॥ 9-00 గంటలకు శ్రీ స్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకము, లక్షబిల్వార్చన అనంతరము మహా మంగళహారతి మంత్రపుష్పము తీర్థ ప్రసాద వితరణ. |
| తేది. 26-12-2016 | స్వస్తిశ్రీ దుర్ముఖి నామ సం॥ మార్గశిర బ॥ త్రయోదశి సోమవారం సా॥ 7-00 గంటలకు శ్రీ స్వామివారికి లక్షబిల్వార్చన, ఏకాదశ రుద్రాభిషేకము అనంతరము మహా మంగళహారతి మంత్రపుష్పము తీర్థ ప్రసాద వితరణ, మహదాశీర్వచనము. |
| తేది. 24-02-2017 | స్వస్తిశ్రీ దుర్ముఖి నామ సం॥ మాఘ బ॥ త్రయోదశి శుక్రవారం మహాశివరాత్రి రాత్రి లింగోద్భవకాలమందు రాత్రి 12-00 గంటలకు శ్రీస్వామివారికి మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకము. |
| తేది. 24-02-2017 | స్వస్తిశ్రీ దుర్ముఖి నామ సం॥ మాఘ బ॥ త్రయోదశి శుక్రవారం మహాశివరాత్రి రాత్రి 1-30 గంటలకు శ్రీస్వామివారి సేవ ఉరేగింపు. |
| తేది. 24-02-2017 | స్వస్తిశ్రీ దుర్ముఖి నామ సం॥ మాఘ బ॥ త్రయోదశి శుక్రవారం మహాశివరాత్రి రాత్రి 2-00 గంటలకు పెద్దపట్నము. |
| తేది. 25-02-2017 | స్వస్తిశ్రీ దుర్ముఖి నామ సం॥ మాఘ బ॥ చతుర్దశి శనివారం మ॥ 12-00 గంటలకు ఏకాదశ రుద్రాభిషేకము, అన్నపూజ. |
| తేది. 10-03-2017 | స్వస్తిశ్రీ దుర్ముఖి నామ సం॥ ఫాల్గుణ శు॥ త్రయోదశి శుక్రవారం రాత్రి 8-00 గంటలకు కామదహనము. |
| తేది. 12-03-2017 | స్వస్తిశ్రీ దుర్ముఖి నామ సం॥ ఫాల్గుణ శు॥ పౌర్ణమి ఆదివారం వసంతోత్సవము (హోళి) |
| తేది. 26-03-2017 | స్వస్తిశ్రీ దుర్ముఖి నామ సం॥ పాల్గుణ బ॥ త్రయోదశి ఆదివారం సా॥ 7-00 గంటలకు వీరభద్ర ప్రస్తాయము, భద్రకాళి పూజ. |
| తేది. 26-03-2017 | స్వస్తిశ్రీ దుర్ముఖి నామ సం॥ పాల్గుణ బ॥ త్రయోదశి ఆదివారం రా॥ 11-00 గంటల నుండి అగ్నిగుండముల ప్రజ్వలన. |
| తేది. 27-03-2017 | స్వస్తిశ్రీ దుర్ముఖి నామ సం॥ పాల్గుణ శు॥ చరుర్దశి సోమవారం ఉ॥ 5-00 గంటలకు గురుపూజ, బలిహరణ, అగ్నిగుండ ప్రవేశము, గెలుపు (విజయోత్సవము) మరియు ఉ॥ 11-00 గంటలకు ఏకాదశ రుద్రాభిషేకము, జంగమార్చన, మహదాశీర్వచనము, మహామంగళహారతి, మంత్రపుష్పము అనంతరము తీర్థ ప్రసాద వితరణ. |

**శాశ్వత నిత్యకళ్యాణంలో సభ్యులుగా చేరండి - చేర్పించండి.**

## జాతర ఆదివారములు

| | | |
|---|---|---|
| 1. | 22-01-2017 | మొదటి ఆదివారము |
| 2. | 29-01-2017 | రెండవ ఆదివారము |
| 3. | 05-02-2017 | మూడవ ఆదివారము |
| 4. | 12-02-2017 | నాల్గవ ఆదివారము |
| 5. | 19-02-2017 | ఐదవ ఆదివారము |
| | 24-02-2017 | మహాశివరాత్రి (శుక్రవారం) |
| 6. | 26-02-2017 | ఆరువ ఆదివారము |
| 7. | 05-03-2017 | ఏడవ ఆదివారము |
| 8. | 12-03-2017 | ఎనిమిదవ ఆదివారము |
| 9. | 19-03-2017 | తొమ్మిదవ ఆదివారము |
| 10. | 26-03-2017 | పదవ ఆదివారము (అగ్నిగుండములు) |

## శ్రీ స్వామివారి ఆలయములో నిత్య విధి కార్యక్రమములు

| | |
|---|---|
| తెల్లవారుజామున | : 4-00 నుండి 4-30ల వరకు మేలు కొలుపు మరియు ఒగ్గు ప్రార్థన. |
| | 4-30 నుండి 5-00 గంటల వరకు సుప్రభాతము. |
| | 5-00 నుండి 6-00 గంటల వరకు శ్రీ స్వామివారి తీర్థపు బిందె తెచ్చుట తదుపరి రుద్రాభిషేకము. |
| ఉదయము | : 6-00 గంటల నుండి దైవ దర్శనము. |
| మధ్యాహ్నము | : 12-00 గంటలకు మహానివేదన (ద్వార బందనము) |
| సాయంత్రం | : 3-00 గంటల నుండి 7-00 గంటల వరకు దైవ దర్శనము. |
| రాత్రి | : 7-00 గంటలకు రుద్రాభిషేకము. |
| రాత్రి | : 8-00 గంటలకు నివేదన అనంతరము ఒగ్గుప్రార్థన పవలింపుసేవ. |
| రాత్రి | : 8-30 ని॥లకు ద్వార బంధనము. |

పై కార్యక్రమములకు భక్తులు విచ్చేసి శ్రీ స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరు.

### ఈ దేవస్థానము వద్ద క్రింది నిర్మాణములు చేపట్టుబడుచున్నవి

1. శ్రీస్వామివారి సూతమానుగుండుపై డమరుకము త్రిశూలము నిర్మాణము 40 లక్షల వ్యయంతో రూ॥ 15లక్షల టూరిజం శాఖవారిచే చేపట్టుట జర్గుచున్నది.
2. శ్రీ ఎల్లమ్మ దేవాలయము వద్ద పట్నాల మండపము, బోనాల మండపము నిర్మాణము 30 లక్షలతో చేపట్టబడుచున్నది.
3. శ్రీస్వామివారి కళ్యాణమండపము బాలెన్స్ పని రూ॥ 11.50 లక్షలతో జరిపించబడుచున్నది.
4. శ్రీ ఎల్లమ్మ దేవాలయమునకు మెట్లదారి వెడల్పుచేయు నిర్మాణము పని రూ॥ 32 లక్షలతో చేపట్టబడుచున్నది.
5. భక్తులచే ఆరు రూముల కాటేజీలు నిర్మించుటకు శ్రీయుత కమీషనర్, దేవాదాయ ధర్మాదాయశాఖ వారిచే ఆమోదం పొందుట జరిగినది. కావున భక్తులు విరాళములు ఇచ్చి వారి పేరునమోదు చేసికొని శ్రీ మల్లిఖార్జునస్వామి వారి కృపకు పాత్రులుకాగలరు.

### శాశ్వత ఆర్జిత సేవలు

| | | |
|---|---|---|
| 1. | శాశ్వత పూజ | రూ॥ 11,116-00 |
| 2. | శాశ్వత కళ్యాణము | రూ॥ 5,116-00 |

### శాశ్వత నిత్యాన్నదాన పథకము

| | | | |
|---|---|---|---|
| 1. మహారాజపోషకులు | 1,00,116-00 | 2. రాజపోషకులు | 50,116-00 |
| 3. పోషకులు | 10,116-00 | 4. దాతలు | 1,116-00 |

**శ్రీ స్వామివారికి శాశ్వత పూజ, శాశ్వత కళ్యాణము, నిత్యాన్నదాన పథకముల యందు సభ్యులుగా చేరండి తరించండి.**

**ధర్మశాలలు నిర్మించదలచిన భక్తులు దేవస్థాన కార్యాలయములో సంప్రందిచగలరు.**